క్లుప్తంగా

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి



స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఉమ

కొండపాక(గజ్వేల్): మండలంలోని ముద్దాపూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం సర్పంచ్ తూం ఉమ స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం స్టీల్ బ్యాంక్‌లను ప్రారంభించిందన్నారు. గ్రామస్తులు ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, మాజీ జెడ్పీటీసీ తూం అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, పీఎస్ఆర్ ట్రస్టు నిర్వాహకులు పొల్కంపల్లి నరేందర్, మాజీ సర్పంచ్ కాచం నవీన్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే లక్ష్యం

మర్కూక్(గజ్వేల్): అంధత్వ నివారణకు కంటి వెలుగు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీపీ పాండుగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పాతూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, సర్పంచ్ అరుణనర్సింలు, ఉపసర్పంచ్ చంద్రం, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని ముద్దాపూర్‌లో మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ తూం ఉమ, మాజీ జెడ్పీటీసీ తూం అంజిరెడ్డిలతో కలిసి కంటి వెలుగు వైద్య శిబిరాన్ని పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు పొల్కంపల్లి నరేందర్, ఉప సర్పంచ్ బాలాగౌడ్, మాజీ సర్పంచ్ కాచం నవీన్‌కుమార్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

చిన్నకోడూరు(సిద్దిపేట): కాంగ్రెస్ పార్టీకి పునాది కార్యకర్తలేనని, కార్యకర్తకు కష్టం వస్తే ఆదుకోవడానికి బీమా కల్పించిందని ఎన్ఎస్‌యూఐ జిల్లా కన్వీనర్ అజ్జు యాదవ్ అన్నారు. మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గొల్లపల్లి కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ కుటుంబానికి రాజీవ్ గాంధీ ప్రమాద బీమా ద్వారా వచ్చిన రూ.2లక్షల చెక్కును మంగళవారం ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అజ్జు యాదవ్ మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు అండగా నిలిచేందుకు యువ సంఘర్షణ సభలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చెక్కులు పంపిణీ చేశారన్నారు. అట్టి చెక్కును కార్యకర్త కుటుంబానికి అందజేశామన్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కుల అందజేత



చెక్కు అందజేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక: రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వేముల నర్సింలు, దీపాయంపల్లి గ్రామానికి చెందిన మస్కూరి చంద్రం వీరిద్దరు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. దీంతో విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మండల అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ తదితరులున్నారు.

అకాల వర్షాలతో రైతులు ఆగమాగం

కోహెడరూరల్(హుస్నాబాద్): అకాల వర్షాలతో రైతులు ఆగమాగం అవుతున్నారు. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి మండలంలోని రాంచంద్రాపూర్‌లో వరిధాన్యం, మొక్కజొన్న పంటలు తడిసిముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసిపోయింది. పంటను కాపాడుకునేందుకు రైతులు తంటాలు పడ్డారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో మామిడికాయలు నేలరాలాయి. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేత్రపర్వంగా వేణుగోపాలుడి బ్రహ్మోత్సవాలు

వర్గల్(గజ్వేల్): వర్గల్ వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు నేత్రపర్వం చేస్తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఆలయంలో కొలువుదీరిన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి మూల విగ్రహాలకు అర్చక స్వాములు విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం పూలమాలికలతో దేవతామూర్తులను కమనీయంగా అలంకరించారు. సుదర్శన హవనం జరిపారు. సోమవారం రాత్రి గజవాహనోత్సవ సేవ వైభవంగా జరిగింది. స్వామివారి సేవలో భక్తులు పాల్గొని తరించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రభుత్వ కళాశాలలదే హవా

ఫలితాల్లో బాలికలదే పైచేయి

హుస్నాబాద్: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ద్వితీయ విభాగం ఎంపీసీలో గుంటిపెల్లి అశ్విత 986, బైపీసీలో ఎన్.స్నిగ్ధ 970, ప్రథమ విభాగం ఎంపీసీలో కావ్య 440, బైపీసీలో నందినిప్రియ 419 మార్కులు సాధించారు. పట్టణంలోని మోడల్ స్కూల్, కళాశాలలో ద్వితీయ విభాగం ఎంపీసీలో మంద అఖిలరెడ్డి 978, ప్రథమ విభాగం ఎంపీసీలో ముడికే శివ 450, ద్వితీయ విభాగం బైపీసీలో జాహ్నవి 940, ప్రథమ విభాగం బైపీసీలో గడిపె పల్లవి 328 మార్కులు సాధించారు. గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ద్వితీయ విభాగం ఎంపీసీలో రామునాయక్973, బైపీసీలో గోపాల్967, ప్రథమ విభాగం ఎంపీసీలో వినయ్ 458, బైపీసీలో 427 మార్కులు సాధించారు.



హుస్నాబాద్: విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ రాంచంద్రారెడ్డి, అధ్యాపకులు

గిరిజన గురుకుల విద్యార్థుల ప్రతిభ

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డలోని గిరిజన గురుకుల ప్రతిభ కళాశాలలో 106 మంది విద్యార్థులకు గాను 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జయరాంరెడ్డి తెలిపారు. ద్వితీయ విభాగంలో రామునాయక్ (ఎంపీసీ, 973), గోపాల్ (ఎంపీసీ, 967), ప్రథమ విభాగంలో జి.వినయ్ (458, ఎంపీసీ), ఎం.ధర్మా (బైపీసీ, 427) మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ జయరాం రెడ్డి, లెక్చరర్లు అభినందించారు.

ఉత్తీర్ణత అంతంతే..

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 83 మందికి 12 మంది ఉత్తీర్ణులుకాగా, ద్వితీయ సంవత్సరంలో 54 మందికి 16 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో మహ్మద్ ఇర్ఫాన్(ఎంపీసీ 925) సాధించి కళాశాల టాపర్‌గా నిలవగా గదరాజు కావ్య(ఎంపీసీ 797)తో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరంలో 39 మందికి 22 మంది ఉత్తీర్ణులవగా ఎస్.శ్రీనివాస్(463/500) సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 50 మందికి 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా పి.కుమార్ 922 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కేజీబీవీలో మొదటి సంవత్సర పరీక్షలకు 19 మంది విద్యార్థులు హాజరుకాగా 11 మంది ఉత్తీర్ణులైనట్లు ఎస్‌ఓ నాజియా సల్మా తెలిపారు.

కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ విభాగం ఎంపీసీలో అఖిల 972, శివాణి 971, ఉమాపతి 966, బైపీసీలో ఆఫ్రీన్ 949, సాయిప్రియ 929, నీలేశ్ 926, సీఈసీలో మానస 886, సమ్రీన్ 837, హెచ్‌ఈసీలో అనేష్ 856, ప్రణేష్ 760 మార్కులు సాధించారు. ప్రథమ ఫలితాల్లో ఎంపీసీలో నక్షత్ర 441, శ్రీనివాస్ 380, బైపీసీలో శ్రీహర్షిత 315, సీఈసీలో హిందూజ 381 మార్కులతో ప్రతిభ కనబ్బారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ విభాగం ఎంపీసీలో జంగ దినేశ్ బాబు 960, పల్లె అరవింద్ 951, బైపీసీలో జాలిగం అరవింద్ 913, తప్పెట వంశీకృష్ణ 913 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ విభాగంలో ఎంపీసీలో బెగరి అరవింద్ 389, బెగరి మహానంద్ 347, బైపీసీలో ఇల్లందుల రాజ్‌కుమార్ 443, జంజర్ 415 మార్కులు పొందారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ చలపతి, రవీందర్‌రెడ్డిలు విద్యార్థులను అభినందించారు.

చిన్నకోడూరులో 86 శాతం ఉత్తీర్ణత

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 86శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ భూపాల్‌రాజు తెలిపారు. 64 మంది విద్యార్థులకు గాను 55 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీలో రేష్మ 975 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు.

నంగునూరులో 89 శాతం..

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 89 శాతం ఉత్తీర్ణత సాధించారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్ మోడల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరంలో 79 మంది విద్యార్థులకు 47 మంది ఉత్తీర్ణత సాధించగా, రెండో సంవత్సరంలో 102 మంది విద్యార్థులకు 76 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్లీవరాజు తెలిపారు. ఎంపీసీ విద్యార్థిని భవానీ 966 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచిందని, ద్వితీయ స్థానంలో సృజన ఎంఈసీ 957 మార్కులు సాధించింది. విద్యార్థులను ప్రిన్సిపాల్, ఆధ్యాపకులు అభినందించారు.

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థిని దుద్దెడ శ్రావణి ప్రతిభ కనబర్చింది. సీఈసీలో 976 మార్కులు సాధించి సత్తాచాటింది. అదేవిధంగా ఎంపీసీలో కొమ్మాట రాణి 961, బైపీసీలో గగులోతు సంతోష 944 మార్కులు సాధించింది. దౌల్తాబాద్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కారింగుల వర్ష ఇంటర్ ద్వితీయ విభాగం బైపీసీలో 985 మార్కులు సాధించింది. వర్షను కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్ రెడ్డితో పాటు, పలువురు అభినందించారు.

సిద్దిపేట ప్రభుత్వ బాలుర కళాశాలలో..

సిద్దిపేటఎడ్యుకేషన్: సిద్దిపేట ప్రభుత్వ బాలుర కళాశాలకు చెందిన ద్వితీయ విభాగం సీఈసీలో విద్యార్థి బానోత్ అనీల్ 950, హెచ్‌ఈసీలో విద్యార్థి సాయితేజ 963, ఎంపీసీలో మణిదీప్ 951, బైపీసీలో అజయ్ 939 మార్కులు సాధించారు. ఒకేషనల్ ఎంఎల్‌టీలో సుగంధ 973, కంప్యూటర్ సైన్స్‌లో భవితేజ 952, డైరీసైన్స్‌లో చందన 956 మార్కులు సాధించారు. మొత్తంగా జనరల్, ఒకేషనల్ విభాగాల్లో 51మంది విద్యార్థులు 900లకుపైగా మార్కులు సాధించారు. ప్రథమ విభాగం ఎంపీసీలో స్వాతి 422, ఎంఎల్‌టీలో కావేరి 488, కంపూటర్ సైన్స్‌లో వర్షిణీ 477 మార్కులు సాధించారు. అధ్యాపకులు, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి అభినందించారు.

ఇంటర్ విద్యార్థుల ప్రతిభ



కావ్య, ఎంపీసీ (977)



పావని, బైపీసీ (966)

తొగుట(దుబ్బాక): ఇంటర్మీడియేట్ ఫలితాల్లో తొగుట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. వందశాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు ఆదర్శంగా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో 105 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు. దీంతో 103 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 103 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 105 మంది విద్యార్థులకు గాను 5 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాలేదు. దీంతో 100 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 98 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా అధ్యాపకుల కృషి, విద్యార్థులు పట్టుదలతో చదువుకొని వందశాతం ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ బాలకిషన్ హర్షం వ్యక్తం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులను ఆయన అభినందించారు.

బెజ్జంకి మోడల్ కళాశాలలో..



టి.మనోహర్, ఎంపీసీ(985)



బి.దివ్య, బైపీసీ (968)

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మోడల్ కళాశాలలో ద్వితీయ విభాగం ఎంపీసీలో మనోహర్ 985, బైపీసీలో దివ్య 968, సీఈసీలో మౌనిక 852 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ హర్జిత్‌కౌర్ తెలిపారు. ప్రథమ విభాగం ఎంపీసీలో సౌమ్య భాను 434, బైపీసీలో పూజ 382 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ విభాగం ఎంపీసీలో స్నేహ 944, ఒకేషనల్‌లో వర్షిత 910 మార్కులు సాధించారు.

మెరిసిన మోడల్ విద్యార్థులు



గూడూరి శ్రీనిత (ఎంపీసీ, 983)



బండారి సాయిశ్రీ (బైపీసీ, 974)

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలోని మోడల్ కళాశాలలో ఎంపీసీ సెకండియర్‌లో గూడూరి శ్రీనిత 983, బైపీసీలో బండారి సాయిశ్రీ 974, సీఈసీలో ఏ.రవళి 823మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో వి.అనూష 457, బైపీసీలో సీహెచ్.శ్రావణి 411, సీఈసీలో డి.మానస 345 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ భారతీదేవి అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో ఎంపీసీ కే.శృతి 982, టి.అనిత 956, బైపీసీలో బి.వంశీకృష్ణ 951, డీ.దీపిక 943, సీఈసీలో బి.కరుణాకర్ 886, సీహెచ్.ప్రశాంత్ 860, హెచ్‌ఈసీలో వి.శైలజ 905, కే. దివ్య 797, సీఎస్‌లో జి. చందు 872, ప్రత్యూష 792 మార్కులు సాధించారు.

గజ్వేల్ ప్రభుత్వ కళాశాలల్లో..



ధనుష్, ఎంపీసీ, ద్వితీయ(957)



ఎం.అంజలి, బైపీసీ, ద్వితీయ(985)

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని బాలుర హబ్‌లోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సీహెచ్.శంకర్ ఇంటర్ ద్వితీయ విభాగం ఎంపీసీలో 934, ఎంపీసీలో జీ.ధనూష్ 957, బైపీసీలో హర్షవర్ధన్ 958, (ఓఏ)ఆఫీస్ అసిస్టెంట్‌షిప్‌లో 934లు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ వాసవి తెలిపారు. అదే విధంగా పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోగల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి విభాగం ఎంపీసీలో జే.మహేశ్వరి 423, బైపీసీలో ఎస్.నందిని 396, సీఈసీలో డి.భార్గవి 423 మార్కులను సాధించగా, ద్వితీయ విభాగం ఎంపీసీలో జే.శ్యామల 883, బైపీసీలో బి.అఖిల 949, సీఈసీలో జీ.శిరీష895లు సాధించారన్నారు. అదే విధంగా మొదటి సంవత్సరం ఒకేషనల్ విభాగం ఓఏలో కే.శ్రావణి 458, ఎంఎల్‌టీలో పి. రమాదేవి 489, ఎంపీహెచ్‌డబ్ల్యూలో సీహెచ్.స్ఫూర్తి 489, ద్వితీయ సంవత్సరం ఓఏ గ్రూపులో కే.శ్రీవాణి 961, ఎంఎల్‌టీలో డి.రమ్య 983, ఎంపీహెచ్‌డబ్ల్యూలో జీ.శ్రీజ 988 మార్కులు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శశికళ తెలిపారు. పట్టణంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ విభాగంలో ఎం.అంజలి బైపీసీ 985 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. మొదటి విభాగం ఎంపీసీలో కే.శైలజ 456, బైపీసీలో డి.సాయి వైష్ణవి 434 మార్కులు సాధించగా, ద్వితీయ విభాగం బైపీసీలో 13 మంది విద్యార్థులు 900లకుపైగా మార్కులను సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల కళాశాలకు చెందిన అఖిల్ ఎంపీసీలో 938 మార్కులను సాధించగా, బైపీసీలో మనోజ్‌కుమార్ 954 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలలకు చెందిన అధ్యాపకులు అభినందించారు.

నేటి విద్యార్థులే బావి భారత నిర్మాణానికి పునాదులు

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: ఇంటర్ ఫలితాల్లో హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంగ్లిష్ మీడియం రెండో సంవత్సరం చదువుతున్న గుంటిపల్లి అశ్విత 986/1000 మార్కులతో జిల్లా ఫస్ట్ ర్యాంక్, స్టేట్ 8వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అశ్వితను శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బావి భారత నిర్మాణానికి నేటి విద్యార్థులే పునాదులని అన్నారు.అధ్యాపకులను అభినందించారు.

అభినందనలు తెలిపిన మంత్రి హరీశ్‌రావు

గుంటిపల్లి అశ్విత జిల్లా ఫస్ట్, స్టేట్ 8 ర్యాంక్ సాధించిన విషయాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తన ఫోన్ ద్వారా నేరుగా మంత్రి హరీశ్‌రావుకు అశ్వితతో మాట్లాడించారు. ర్యాంక్ సాధించడంపై మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు అవసరమున్న డబ్బులను సమకూరుస్తానని మంత్రి చెప్పారు. సమావేశంలో కళాశాల కరెస్పాండెంట్ నల్లా రాంచంద్రారెడ్డి, అశ్విత తండ్రి గుంటిపల్లి అజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మాజీ జెడ్పీటీసీ మాలోతు బీలునాయక్ తదితరులు ఉన్నారు.



అశ్వితను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా శేఖర్

గజ్వేల్‌రూరల్: బీజేవైఎం గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్‌గా మన్నె శేఖర్ నియామకమయ్యారు. మంగళవారం దుబ్బాకలో జరిగిన కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేశ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేష్‌గౌడ్, మెదక్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ చింత సంతోష్‌ల ఆధ్వర్యంలో శేఖర్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మన్నె శేఖర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ గజ్వేల్ అసెంబ్లీ కోకన్వీనర్ ఎల్కంటి సురేశ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని మేల్కొలిపేందుకే నిరుద్యోగ మార్చ్

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: రాష్ట్రంలో దగాకోరు పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకే బీజేపీ నిరుద్యోగ మార్చ్ కార్యక్రమాన్ని చేపడుతుందని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్‌తో కలిసి ఈ నెల 11న సంగారెడ్డిలో జరిగే నిరుద్యోగ మార్చ్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సమయం ఆసన్నమైందన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లోకి చేరకపోతే సస్పెండ్ చేస్తామని మంత్రి ఎర్రబెల్లి బెదిరించడం దారుణమని మీకు బీజేపీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలన్నారు. పూర్తిగా ప్రశ్నించే స్వేచ్ఛే లేకుండా నిరంకుశ వైఖరి అవలంభించడం సిగ్గు చేటన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో జరిగే ఈ నిరుద్యోగ మార్చ్‌కు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు తదితరులు

గజ్వేల్‌రూరల్: నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిరుద్యోగ మార్చ్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

దుబ్బాక: బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిరుద్యోగ మార్చ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులున్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



బెజ్జంకి: శోభాయాత్రలో ఎమ్మెల్యే రసమయి



దుబ్బాక: హనుమాన్ శోభాయాత్రలో స్వాములు



చేర్యాల(సిద్దిపేట): యజ్ఞం నిర్వహిస్తున్న స్వాములు

బెజ్జంకి(సిద్దిపేట): ప్రభుత్వం అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని వడ్లూర్ నుంచి బేగంపేట, గూడెం, కల్లెపెల్లి గ్రామాల మీదుగా బెజ్జంకి వరకు మంగళవారం హనుమాన్ శోభాయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, సర్పంచ్ ద్యావనపెల్లి మంజుల, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, తిరుపతిరెడ్డి, శేఖర్, బొనగిరి శ్రీనివాస్, నరేశ్‌బాబు, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో మహా యజ్ఞం

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఆది ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ మహా యజ్ఞాన్ని హనుమాన్ మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట గణపతి పూజా కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించి హనుమాన్ ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయ పరిసరాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హోమ గుండంలో యజ్ఞం, హోమం కార్యక్రమాలను నిర్వహించారు.

దుబ్బాక: పట్టణంలో హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కనుల పండువగా సాగింది. హనుమాన్, రాముల వారి విగ్రహాలతో పట్టణంలోని హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పురవీధుల గుండా స్వాముల భక్తి గీతాల నడుమ ఘనంగా సాగింది.

సంక్షిప్త వార్తలు

◆ సీపీఐ సభను విజయవంతం చేయండి

అక్కన్నపేట(హుస్నాబాద్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమైందని, ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు ఉద్యమిస్తామని సీపీఐ మండలాధ్యక్షుడు కొమ్ముల భాస్కర్ అన్నారు. ఈ నెల 15వ తేదీన హుస్నాబాద్‌లో తలపెట్టిన సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ బృందం మండలంలోని కుందనవానిపల్లి, గండిపల్లి గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్దన్, వనేశ్, బొజ్జపురి రాజు, బైరగొని సరోజన, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆధిపత్య ధోరణితో పాలన సాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఎస్పీకి అండగా నిలుస్తారన్నారు. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ప్రకటించడం హర్షనీయమన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ భరోసా సభ విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు రోమాల బాబు, ఉమేశ్, అశోక్‌లు పాల్గొన్నారు.

◆ ప్రతీ పౌరుడికి రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలి

సిద్దిపేటరూరల్: దేశంలోని ప్రతీ పౌరుడికి ప్రభుత్వమే రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలని డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రవిబాబు అన్నారు. మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ పిలుపుమేరకు భారత రాజ్యాంగ గ్రంథాన్ని దేశ పౌరులందరికీ ఉచితంగా ప్రభుత్వాలే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, బాబు, పరమేశ్వరి, భాస్కర్, రమేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

◆ వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా ప్రకటించి ఉద్యోగ భద్రత కల్పించాలని వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు నర్ర కనకయ్య అన్నారు. మంగళవారం వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం జగదేవ్‌పూర్‌లో సమ్మెకు దిగుతున్నామని ఏపీఎం ఆనంద్‌కు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలకు కనీస వేతనం 26వేలు అందించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఓఏలు శివదాసు, సుదర్శన్, రమేశ్, కల్పన, రేణుక, వసంత, మాధవి, లావణ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చెల్లాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ వనిత

దుబ్బాకటౌన్: రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపాలిటీ పరధిలోని చెల్లాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ గణేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు గోనెపల్లి దేవలక్ష్మిసంజీవరెడ్డి, మట్ట మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని రసులాబాద్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈఓ రాములు, రైతులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొండం వనిత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు కనకరాజు, సదానందం గౌడ్, రైతు బంధు జిల్లా డైరెక్టర్ వెంకటేశం, సర్పంచ్ స్వర్ణలత శ్రీనివాస్, ఎంపీటీసీ సరిత రైతులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుంటూ మద్దతు ధర పొందాలని ఎంపీపీ ర్యాగల్ల సుగుణ పేర్కొన్నారు. మండలంలోని దర్గా, బందారం, రవీంద్రనగర్, దమ్మక్కపల్లి, గిరాయిపల్లి, జప్తినాచారం, రాంపల్లి గ్రామాల్లో మంగళవారం ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబ, రైతుబంధు సమితీ జిల్లా సభ్యుడు దోమల ఎల్లంలతో కలిసి ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ దుర్గయ్య, నాయకులు పాల్గొన్నారు

ములుగు(గజ్వేల్): మండలంలోని క్షీరసాగర్, తునికిబొల్లారం, సింగన్నగూడ, కొట్యాల గ్రామాల్లో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, మండల పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.